కుమ్మేసింది..

నగరాన్ని వణికించిన జడివాన

సాక్షి, సిటీబ్యూరో: అకస్మాత్తుగా కురిసిన జడివాన నగరాన్ని స్తంభింపజేసింది. శుక్రవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కురిసిన భారీ వర్షంతో గ్రేటర్ సిటీ జలదిగ్బంధంలో చిక్కుకుంది. రోడ్లన్నీ చెరువుల్లా మారాయి. లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. ట్రాఫిక్ ఎక్కడికక్కడే స్తంభించడంతో అర్ధరాత్రి వరకు పలు ప్రధాన రహదారులపై వాహనాలు బారులుతీరాయి. అడుగువేస్తే అడుగు తీయలేని స్థితిలో వాహనదారులు నాలుగైదు గంటలపాటు ట్రాఫిక్‌లో చిక్కుకొని విలవిల్లాడారు. సాయంత్రం 6 గంటలకు ఆఫీసుల నుంచి బయలు దేరిన వారు రాత్రి 10 గంటల తర్వాత ఇంటికి చేరాల్సి వచ్చింది. ఇక నగరంలోని ఆసిఫ్‌నగర్‌లో అత్యధికంగా 15.1 సెంటీమీటర్ల (క్లౌడ్ బరస్ట్‌తో) వర్షపాతం నమోదైంది. పలు ప్రాంతాల్లో 10-12 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవడంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. బల్దియాలో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు రంగంలోకి దిగి పలు బస్తీలు, లోతట్టు ప్రాంతాల్లో భారీగా నిలిచిన వరదనీటిని తొలగించాయి. ట్రాఫిక్‌కు అంతరాయాలను తొలగించాయి. వరదనీటితో ఇబ్బందులు పడుతున్న వారు అత్యవసర సమయంలో 040-29555500 నెంబరుకు ఫోన్‌చేయాలని బల్దియా వర్గాలు కోరాయి.

వర్షబీభత్సం ఇలా..

- మలక్‌పేట్, మహేశ్వరం జోన్ పరిధిలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. చాదర్‌ఘాట్, నల్గొండ క్రాస్ రోడ్డు, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్‌లలో ట్రాఫిక్ జామ్ అయ్యింది. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలు వర్షపు నీటితో నిండిపోయాయి. సరూర్‌నగర్ చెరువు పరిసర కాలనీల్లోకి వర్షపు నీరు చేరడంతో ఇబ్బందులు పడ్డారు.
- అడిక్‌మెట్ డివిజన్‌లోని

- మిగతా 4లో

- ఏకధాటిగా రెండు గంటలపాటు భారీ వర్షం
- రోడ్లన్నీ జలమయం..ఇళ్లల్లోకి వరద నీరు
- అర్ధరాత్రి వరకు స్తంభించిన ట్రాఫిక్